R. M. No. 3152.

12 పేజీలు అర్థణా

ప్రతిగ్రామం పత్రికలో నిండాలె. ప్రతిఒక్క రు చదువు కోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నం పెట్టేది నేను-

తిండితేక మలమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3

పల్లెల్లో ప్రక టన లందించాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 3—12—37. | సంచిక 49


# మదరాసు ప్రభుత్వపు రైతు ఋణపరిష్కార చట్టము.

### ఉద్దేశ్యములయొక్కయు కారణములయొక్కయు వివరణములు

బిల్లుని ప్రతిపాదించుటకు ఉద్దేశ్యములు; కారణములు క్రింద వివరింపబడియున్నవి:—

ఈరాష్ట్రమునందు ప్రధాన పరిశ్రమ గానున్న వ్యవసాయమును అభివృద్ధిపరచుట బిల్లుయొక్క ఉద్దేశ్యము. ఈరాష్ట్రమునందలి ప్రజల క్షేమము ప్రత్యక్షముగాగాని, పరోక్షముగాగాని వ్యవసాయదారుని క్షేమముపై నాధారపడియున్నది ప్రస్తుత సమయమున వ్యవసాయకుని దుస్థితి యందరకును తెలిసియేయున్నది. అతనిరాబడి ఒకవైపు తగ్గుచుండగా అతనిఋణముపై వడ్డీ క్రమక్రమముగా వృద్ధియై, పెరుగొనుచున్నది. కొన్ని సందర్భములలో నది విపరీతముగా పెరిగిపోవుచున్నవి. ఈఋణభారమున రయితు క్రుంగిపోవుచున్నాడు. రయితుయొక్క దుర్భరకష్టమును తొలగించుట ఏ నవీన ప్రభుత్వమునకైనను కర్తవ్యమైయున్నది. ఇట్టి దుర్భరమగు యిబ్బందులనుండి ప్రజల ఆహారమును ఉత్పత్తి చేయు రయితును తప్పించుట బాధ్యత నెరింగిన ప్రభుత్వముయొక్క విధియై యున్నది. స్థితిగతులట్లే యున్నచో తాత తండ్రుల నాటినుండియు పొలములలో పనిచేయుచు, అనుభవము సంపాదించిన నేద్యగాండ్రు వ్యవసాయము విషయమై యేమియు తెలియనివారికి పొలముల నమ్ముకొనవలసియుండురు. ఇట్టి దుస్థితి పట్టుటకు ప్రభుత్వమువారెన్నటికిని అంగీకరింపజాలరు. రాజీ పద్ధతులు, ఋణదాతలు, ఋణగ్రహీతలు పరస్పరము అనుకూలమగు పద్ధతుల నవలంబించుట రెంతమాత్రమును ఫలకారులు కాలేదు. బలవంతము చేయవలసిన కాల మరుదెంచినది.

అసలులో చెల్లింపక మిగిలియున్న మొత్తమును చెల్లించుటవలన ఋణముతీరునట్లు, బిల్లు యేర్పాటుచేయుచున్నది. 1937 సం॥ అక్టోబరు 1 తేదీనుండి వడ్డి 100 కి 6 వంతులుగ మాత్రమే యుండును. వడ్డీ హెచ్చుగానున్నప్పుడు అసలుకు రెండురెట్లు చెల్లించినచో ఋణము తీరినట్లగును. సాధ్యమైనంతవరకు వ్యవసాయముకంటె అన్యమగువృత్తులను అవలంబించువారు బిల్లునుండి మినహాయింపబడిరి. ప్రభుత్వమువారికి బాకీయున్న మొత్తములు, స్థానికసంస్థలకు పరపతి సంఘములకు, కొన్ని జాయింటుస్టాకు బ్యాంకులకు బాకీయున్న మొత్తములు గూడ బిల్లునుండి మినహాయింప బడుచున్నవి. నిర్ణయములు సులభముగా జరిగి, కోర్టు వ్యవహారములు పెరగకుండ బిల్లును ప్రా[illegible] ప్రభుత్వమువారు ప్రయత్నించిరి.

ప్రాతబాకీలనుండి రైతులను ముక్తిచేయుచు, వర్తమానకాలపు బాకీలను సరికట్టుటకు బిల్లు ప్రోత్సాహము చేయుచున్నది.

## బకాయివడ్డీలు రద్దుచేయబడును.

—x—

## అసలుకు రెండింతలకంటె ఋణదాతను పట్టుకొనరాదు.

—:0:—

## విపరీతపు వడ్డీలు నిషేధింపబడును.

ఋణగ్రస్తులగు వ్యవసాయదార్ల విమోచనమునకై మద్రాసు ప్రభుత్వమువారు ఒకబిల్లును ప్రచురించియున్నారు. బిల్లునందలి ముఖ్యాంశములు దిగువ నుదాహరింపబడియున్నవి:—

(1) 1937 సం॥ అక్టోబరు 1 తారీఖునాటు వ్యవసాయదార్ల ఋణములపై కట్టకుండ మిగిలియున్న వడ్డీలు రద్దుచేయబడును.

(2) ఒకఋణముపై వడ్డి 100 కి 9 వంతులకంటె యెక్కువగా నున్నప్పుడును, ఆఋణములను తీర్చుటకు ఋణగ్రహీత అసలును యిబ్బడిధనము చెల్లించి యుండినప్పుడును, ఋణము రద్దుచేయబడును.

(3) ఒకఋణముపై 100 కి 6 వంతులకంటె యెక్కువవడ్డిగాని, కాంపౌండు వడ్డిగాని, అపరాధమువడ్డీగాని (పీనల్ ఇంటరెస్టు) విధింపబడినప్పుడును, సదరు ఋణమును చెల్లించుటకు ఋణగ్రహీత కట్టినమొత్తము అసలుకు రెండింతలకంటె తక్కువగా నున్నప్పుడును, చెల్లించిన మొత్తమునకును అసలునకును గల వ్యత్యాసమును యిచ్చినచో ఋణము రద్దగును.

(4) రెండు సంవత్సరములకుపైగా కవులుదారులు యజమానులకు కవుళ్లను బాకీయున్నచో రెండుసంవత్సరముల కవుళ్లను చెల్లించుటవలన బాకీలు రద్దుచేయబడును.

1937 సం॥ అక్టోబరు 1 తారీఖునుండి వ్యవసాయదార్ల ఋణము లన్నిటిపైనను 100 కి 6 వంతులు వడ్డిమాత్రమే యుండును.

---

ఈ పద్ధతులపై శాసనము చేయబడునను తలంపుతో ఋణదాతలు ఋణగ్రహీతలను ఒత్తిడిచేసి, కట్టకపోయినచో కోర్టులలో డిక్రీపొంది, డిక్రీలను అమలుపరుచుచున్నారని ప్రభుత్వమువారికి కంప్లైయింటులు వచ్చినందున ఈబిల్లువలన ఋణగ్రహీతలకు కలుగు లాభమును 1937 సం॥రము అక్టోబరు 1 తేది నుండియు సంక్రమింపజేయుటకు నిర్ణయింప[illegible]డినది

### బిల్లు వివరములు.

ప్రభుత్వమువారు ప్రకటించిన బిల్లునందలి ముఖ్యమగుక్లాజులు ఈదిగువ ప్రకటింపబడినవి.

మద్రాసు రాజధానియందు ఋణగ్రస్తులగు వ్యవసాయదారుల విమోచనకై యేర్పాటు చేయవలసియున్నది. గనుక:—

1. ఈబిల్లు 1938 సం॥పు మద్రాసు అగ్రికల్చరిస్టు రిలీఫ్ ఆక్టు అని పిలువబడవచ్చును.

2. ఇది మద్రాసు రాజధాని కంతటికి వర్తించును.

3. ఈ శాసనములో 'పెర్సన్' పురుషుడు అనగా ఒకవ్యక్తి అని యర్థము. దీనిలో అవిభక్త హిందూ కుటుంబము మలబారు టార్వాడి, లేక టావాళీ మరియు అలియ సంతాన కుటుంబములు చేరియున్నవి. ధర్మ సంస్థగాని మతసంస్థగాని యిందు చేరియుండవేరు.

### వ్యవసాయదారుడు అనగా ఎవరు?

4. వ్యవసాయదారుడనగా భూమిని అమ్మే అధికారము కలవాడు. ఈభూమి మునిసిపాలిటీలోగాని, కంటోన్మెంటులోగాని యుండరాదు. రాబడిపన్ను చెల్లించువాడుగాని, పట్టణమునందలి ఆస్తిమీద సంవత్సరమునకు 600 రూపాయలు బాడుగవచ్చువాడుగాని, వృత్తిపన్ను గాని, 500 కు మించిన పెన్షన్‌గాని, 100 గాని అంతకుపైగా క్వైట్ రెంటుగాని చెల్లించువాడు వ్యవసాయదారుడుగా పరిగణింపబడడు.

### ఈ క్రింది ఋణములు ఆక్టుక్రిందికిరావు

రాష్ట్రీయ ప్రభుత్వమునకుగాని, కేంద్ర ప్రభుత్వమునగాని స్థానిక సంస్థకుగాని, మునిసిపాలిటీ లేక కంటోన్మెంటు, లేక పంచాయితీలో ఇంటిపై చేసిన అప్పుగాని, పరపతిసంఘమునకుగాని, రిజిస్టరు కంపెనీకిగాని, నమ్మకద్రోహమువలన వచ్చిన్నదగు బాధ్యతకుగాని, కోర్టు డిక్రీ మూలకముగాగాని అన్యత్ర గాని కరణమునకుగాని ఈఆక్టు వర్తింపదు.

### ఋణముల పరిష్కారము

1937 అక్టోబరు 1 వ తారీకు నాటికి బాకీయున్న వడ్డీలన్నియు తీర్చబడినట్లు తలంపబడును. ఆ తారీఖు నాటికి వ్యవసాయదారుడు అసలులో నెంతబాకీ యున్నాడో దానికే అతడు ఋణ్యదగును.

ఒక ఋణముపై 100 కి 9 వంతులకంటె యెక్కువవడ్డీ విధింపబడినగాని, దానిపై కాంపౌండు వడ్డీ యున్నగాని పుచ్చుకొన్న మొత్తము నకు రెండురెట్లు (వడ్డీ క్రింద, అసలుక్రింద చేరి) చెల్లించినగాని అట్టి ఋణములు తీరినట్లుల తలంపబడును.

ఒక ఋణమునకు 9 వంతులకు కంటె వడ్డీ యున్నప్పుడును, కాంపౌండు వడ్డీ లేక పూర్వపు వడ్డీ విధింపబడినప్పుడును ఋణ గ్రహీత చెల్లించినది అసలుకు రెండు రెట్లుకంటె తక్కువగా నున్నప్పుడు చెల్లించిన మొత్తమునకును అసలుకు రెండు రెట్లుకును గల వ్యత్యాసమును కట్టినచో ఋణము తీరినట్లు తలంపబడును.

ఈ ఆక్టు అమలులోనికి వచ్చుటకు పూర్వము ఋణదాత పుచ్చుకొన్న మొత్తములను తిరిగి యివ్వవలెనని కోరుటకు ఆక్టు ద్వారా అధికారం లేదు.

8 [illegible] 2 [illegible] లో నిర్వచింపబడినట్లు [illegible] వ్యవసాయదారుడైనను 1937 అక్టోబరు 1-వ తారీకు [illegible] లో నిర్వచింపబడిన


మిగిలినది 12 వ పేజీ 4 వ కాలంలో చూడుము.

## నెల్లూరు ప్రాగ్రెసివ్ యూనియన్ పార్లమెంటు.

పార్లమెంటు మంగళవారం (30—11—37) రెండవమారు సమావేశమైనది. స్పీకర్ గారగు శ్రీ కూనముల్లారు శివరామయ్యగారు అధ్యక్షత వహించిరి. జిల్లా విద్యాశాఖాధికారియగు కృష్ణరావు పంతులుగారు విమర్శకులుగా నుండిరి. మునుపటి సమావేశపు మినిట్లను సెక్రటరీగారు చదివిన పిమ్మట స్పీకర్ గారి ఆదేశమున శ్రీ [illegible] గంటి వెంకటసుబ్బయ్య M. L. A. గారు "హిందీని నిర్బంధముగా 1, 2, 3 ఫారములందు ప్రవేశపెట్టుటచే క్రమ వృద్ధికుకుమారాన పై ఫారములందు ప్రవేశపెట్టవలెను" అను తీర్మానము ప్రవేశపెట్టి మాట్లాడుచూ దేశమునకు సర్వసాధారణమైన భాష ఒకటి అవసరమనియు లేనిచో దేశస్వాతంత్ర్యమును సంపాదించ వీలులేదనియు అట్టిభాష హిందీ అనియు చిన్నప్పుడే దీనిని ప్రవేశపెట్టి పిల్లలకు శ్రమయధికమనియు [illegible] గ్రహించుట కష్టమనియు వాదించిరి. శ్రీ [illegible] వెంకటసుబ్బయ్య యం. ఏ. బి యిడి గారు దీనిని బలపరచిరి. శ్రీ కె. కృష్ణరావుగారు కోఆపరేటివ్ ట్రైనింగు సెక్రటరీగారు తీర్మానమును ఎదిరించుచు హిందీని ప్రవేశపెట్టుటచే దేశమునకు ముఖ్యమగు ఆహారసమస్యను పరిష్కారము [illegible]. పిమ్మట 3 సవరణలను స్పీకరుగారు అంగీకరించగా వానిపై ఆయావారలు వాటిపై చర్చించిరి. అఖరున హిందీని హైస్కూలు ఫారములందే కాక క్రింది ఫారములందు కూడ నిర్బంధముగ నుండవలయునని (2) హిందీని 1—3 ఫారములందు నిర్బంధముగను మిగత ఫారములందు ఐచ్ఛికముగా నుండవలయును (3) హైఫారములనుండి మొదలుపెట్టి విశ్వవిద్యాలయములందు కూడ హిందీని నిర్బంధము చేయవలెనని.

శ్రీ వి. కృష్ణరావుగారు మాట్లాడుచు చిన్నప్పుడు పిల్లలకు 3 భాషలు సులభముగా అలవడుననియు అందుచే మాతృభాషను జాతీయభాష అయిన హిందీని అంతర్జాతీయభాష అయిన ఆంగ్లమును బోధింపవచ్చునని చెప్పిరి. స్పీకర్ గారు ఓటుకు తీర్మానమును పెట్టగా [illegible] సవరణలను వోటుకుపెట్టగా శ్రీ వి యస్. వెంకటనారాయణ బి. ఏ. (ఆనర్సు) గారి సవరణపై [illegible] మెజారిటీతో ఆమోదింపబడెను.

—ఒక విలేకరి.

---

నిన్నటి అసెంబ్లీ సమావేశమువద్దకు భూములులేని వ్యవసాయకూలీలు ఊరేగింపులతో వెళ్లి ప్రధానమంత్రిగారికడ్డ 14 వరములు కోరిరి. తాము పనిచేయు భూమిపైన ఒకసంవత్సరము పూర్తి హక్కు తీయవలెననియు "సలామి" కోరకుండ ప్రభుత్వ ముచితముగా ఇండ్ల నివేశస్థలముల నీయవలెననియు, ఉచిత ప్రాథమిక విద్యావిధానమును ఏర్పాటు చేయవలెననియును, పనివారలకు వోటుహక్కు యీయవలెననియును తెలిపిరి.

* * *

మద్రాసు రాజధానియందు వయోజనుల పరిశ్రమ వర్ధిల్లజేయుటకు ప్రభుత్వమువారు 2 లక్షలను మంజూరు చేసియుండిరి. అఖిల భారత స్త్రీసంఘమువారు తయారుచేసిన స్కీమును మద్రాసు ప్రభుత్వమువా రంగీకరించి, హైందవము ఈస్కీమును ఆచరణయందుంచుటకు కూడ అంగీకరించినట్లు తెలియుచున్నది.

## నెల్లూరు మునిసిపల్ ప్రత్యేక సమావేశము.

29-11-37 తేదీన ఛైర్మన్ ఎ. సి. సుబ్బారెడ్డిగారధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశమున ఎలక్ట్రిసిటి అగ్రిమెంటును సవరించుకొనవలెనని ప్రభుత్వమువారిచ్చిన సలహాపై చర్చజరిగి క్రింది తీర్మానము ప్రభుత్వమువారికి పంపబడెను.

### తీర్మానములోని విషయము.

ప్రభుత్వమువారు సూచించిన మోడల్ అగ్రిమెంటును మునిసిపాలిటీవారు అనుసరించుటకు ఆక్షేపణలేదు ; కాని అందువలన అధికముగ మునిసిపాలిటీ అధఃఖర్చు చేయ్యవలదు. అగ్రిమెంటును సవరించుకొనుటలో క్రింది విషయములు గమనమందుంచుకొనవలెను.

1. ఇంతవరకు 60 వాట్సుల ఎలక్ట్రిక్ దీపములుగా మార్చబడని 317 కిరసనాయిల్ దీపములు ప్రస్తుత అగ్రిమెంటులో కనుపరచబడినవి కంపెనీవారు వెంటనే మార్చవలెను. లేదా మూడు నెలలలోపుగ పూర్తిచేయవలెను.

2. ప్రస్తుతము పొందుచున్న రు 10030 లు కొత్త అగ్రిమెంటులో మించకూడదు.

3. 600 ఎలక్ట్రిక్ లైట్లు వాటేజి 60 వాట్సుకు తగ్గకుండ వుండవలెను. మిగత 115 కిరసనాయిల్ లైట్లు ఎలక్ట్రిక్ దీపములుగా మార్చతలచినపుడు అవికూడ 60 వాట్సుకు తగ్గకుండ వుండవలెను.

4. ప్రస్తుత అగ్రిమెంటు వాయిదామించినపుడు సెక్యూరిటీ డిపాజిటు బుద్ధిపూర్వకముగ వదలకొనబడినది గనుక యివ్వవలసిన అవసరములేదు.

## నెల్లూరులో లేడీ ఉడ్‌హౌసు దొరసాని గారిని యానాదులు దర్శించుట.

3—12—37 తేది పురమందు 7-30 గంటలకు [illegible] ద్వారా వెంకటరామ్ అయ్యగారు [illegible] ఉడ్‌హౌస్ దొరసానిగారిని 50 మంది యానాదులు దర్శించిరి.

సి. టి. ఆక్టు వచ్చినందున తమ పిల్లలను పెంపకపుదారి గ్రామాలలో సి. టి. ఆక్టు బాధలేని యానాదులను చెప్పుచున్నారనియు, సి. టి. ఆక్టు వాన నివారణకైనమొదలు తమ బిడ్డలు స్వేచ్ఛావృత్తికి తీసుకుపోలేకపోయిరనియు, తమకు నివేశనస్థలము ఇప్పించగలరనియు యానాదులు ఆమెతో చెప్పుకొనిరి.

దొరసానిగారు ఈ విధముగ జవాబిచ్చిరి:—

"మిమ్ములను చూచుటకే నేను నెల్లూరికి వచ్చితిని. మీరు సత్ప్రవర్తనగలవారైయున్న సి. టి ఆక్టు నుండి తొలగింపగలరు. ఈ విషయమై వెన్నెలకంటి రాఘవయ్యగారితో మాట్లాడెదను. మిమ్ముల నే చెప్పుటకేన మరువను"

ఓ. వి.

---

ఎక్స్ట్రాలైట్లు వెలిగించినందుకు మునిసిపాలిటీవారు కంపెనీకి రు 8000 లు కట్టివ్వవలెనని ఆర్బిట్రేటరు యిచ్చిన తీర్పును కలెక్టరు త్రోసివేసి, యీ యక్స్ట్రాలైట్ల విషయం అగ్రిమెంటులో లేదుగనుక అగ్రిమెంటుకు సంబంధించని విషయంలో ఆర్బిట్రేటరు తీర్పు యిచ్చుటకు అధికారములేదనియు తీర్మానించిరి.

స్వకీయ విలేఖరి.

---


# నెల్లూరు శ్రీ రామా ఫిలిమ్సు లిమిటెడ్ వారి

దర్శకుడు:- కవి:-
"కవికోకిల"
దువ్వూరి రామిరెడ్డి గారు.
ఉపదర్శకుడు:-
మిస్టర్. ఎ. బాలన్ గారు, నెల్లూరు.

శిల్పము:-
ఎస్. వి. ఎస్. రామారావు.

గానము:-
పద్మనాభశాస్త్రి, కె. సి. డే. } గార్లు

ఇంకను ఇంపు నింపు గానములు. మనోహర దృశ్యములు. నవరసభరిత కథావిధానములు. కలిమాయా ఘట్టములు, ప్రేక్షకుల నుల్లాసతేలూగించును.

చిత్రనళీయము



కావలసినంత కాలవ్యవధితో కళాదృష్టిని మనమున నిడికొని వ్రయప్రయాసలను లెక్కగొనక తయారుచేయించిన ఫిలిమురాజము.

## డిసెంబరు మాసములో ననేకచోట్ల వెలువడును.

మాధవపెద్ది - అద్దంకి - నాగరాజరావు - మార్కండేయశర్మ - కాశీ చెంచు - జి. వి. కె. నాయుడు - రామకృష్ణయ్య - రామదాసు అయ్యంగారు - పి. వెంకటసుబ్బయ్య - శ్రీరంజని - సరసీరుహాం - లక్ష్మీరాజ్యం - రాజరత్నం - మిస్. అప్పలరాజు.

ద్వితీయ పౌరాణిక వాక్చలన చిత్రరాజము.

చిత్రనళీయము రికార్డులు హచ్చిన్సు గ్రామఫోనుకంపెనీవారిచే తీయించబడి నేడు అందరి గృహములలోను ఆనందము గల్గించుచున్నవి. గ్రామోఫోను కంపెనీ లన్నిటిలోను దొరకును.

బుక్కింగునకు:—
శ్రీ రామా ఫిలిమ్సు లిమిటెడ్, నెల్లూరు.

([illegible] - శేక - జలంధర, [illegible])

## నెల్లూరు మునిసిపల్ యైడెడ్‌టీచర్ల సంఘం.

నెల్లూరు మునిసిపల్ యైడెడ్ టీచర్ల అసోసియేషన్‌వారు తే 27-11-37 ది శ్రీయుత డి. సుబ్బరామయ్యగారి అధ్యక్షతన షుమారు 100 ఉపాధ్యాయులు సమావేశమై యీక్రింది తీర్మానముల నంగీకరించిరి.

1. నెల్లూరు ముఖ్యపట్టణముతో ఆంధ్రరాష్ట్రము నిర్మించవలెను.

2. రాష్ట్రములోని ప్రాథమిక పాఠశాలల నన్నింటిని ప్రభుత్వమువారు తమ పరిపాలనలోనికి తీసికొనవలెను.

3. అట్లు ప్రస్తుతము జరుగనిచో యైడెడ్ పాఠశాలలన్నింటిని ఆయా స్థలములకు సంబంధించిన స్థానిక సంస్థలపరిపాలనలోనికి తీసికొనవలెనట్లును,

4 ప్రభుత్వ బాలలోని టీచర్లసర్వీసును లెఖలోనికి తీసికొని ప్రోత్సాహము కలిగించునట్లును,

5. పైపాఠశాలలో పనిచేయు ఉపాధ్యాయుల ఆర్థికదుస్థితులను గమనించి అధమము ప్రతి మూడుమాసములకొకసారి ఉపాధ్యాయులకొచ్చేటి స్కూలుగ్రాంటును వారివారికి చెక్కుల ద్వారా చేయగా పంపునట్లును,

6 ప్రతిఉపాధ్యాయునికి అధమము సంవత్సరమునకు నెలరోజులకు తక్కువ కాకుండా సిక్‌లీవు మంజూరుచేయునపుడు వారిస్థానే ఆకాలమునకు నియమింపబడిన ఉపాధ్యాయునికిగూడా గ్రాంటు ఇవ్వవలసినట్లును,

7. ప్రతి ఉపాధ్యాయునికి మేనేజిమెంటు వారిచే సర్వీసుపత్రములుగాని, అగ్రిమెంటుపత్రములుగాని నిర్బంధముగా ఉండవలసినట్లును, ఆపత్రములపై విద్యాశాఖాధికారులకు సంపూర్ణ విచారణాధికారములుండవలసినట్లును,

8. విద్యాశాఖాధికారుల ఉత్తర్వు లేనిదే మేనేజర్లు ఉపాధ్యాయుని నౌకరినుండి నిర్బంధించు కుండగలరులకున్నా,

9. స్కూలు గ్రాంటుకు తక్కువ కాకుండా ఉపాధ్యాయులకు చెందుచుండే వలసినట్లును,

10. మేనేజరుకు ప్రభుత్వమువారు ఇచ్చు స్కూలు గ్రాంటుమీద ఇంక్రిమెంటు అధమము రూ 100 కి రూ 75 లకు తక్కువ కాకుండా ప్రతిటీచరుకు ఇచ్చునట్లును,

11. యస్. యస్. యల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులు కానివారికి సంవత్సరమునకు రెండు పరీక్షలు ఏర్పాటుచేయునట్లును,

ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానములు గావించిరి.

—ఒక విలేఖరి.

## ఎవరిదీ ఉత్తర్వు?

తే 25-11-37 దిన గౌ॥ టి. ప్రకాశంపంతులు గారు, రెవిన్యూమంత్రి జమీన్దారీ విచారణ సంఘ కార్యకరముగా శ్రీకాళహస్తికి వచ్చియుండిన పుడు పరిసర గ్రామస్థులు ఇప్పుడు దేవస్థానం వారు యిచ్చియుండు రెండవసారి టెమినల్ సంగతి దేవస్థానం కమీషనరువారి యెదుటనే ప్రకాశంగారికి తెలియచెప్పగా కమీషనరుగారు తనకా సంగతి తెలియదనియు, తాము ఉత్తర్వు గావించి యుండలేదనియు చెప్పిరి. కమీషనరుగారు నిజంగా యీవుత్తర్వు గావించక పోయినచో ఎవరు దానికి కారణమయినది విచారిస్తారా?

—పుత్తూరు రైతు.

భాషాప్రచారనిమిత్తము కాశీశ్రీ వాస్తవ్యులు మూల లక్ష్మీనారాయణగారు రు 45 వేలు విరాళము నొసగెను.

* * *

హైదరాబాదు నైజాముగారు ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు లక్షరూపాయలు విరాళ మొసగిరి.

బొంబాయిప్రభుత్వము నిమ్నజాతుల విద్యాభివృద్ధికి యీసారి బడ్జెటులో రు 40 వేలు ప్రత్యేకించిరి. రు4 వేలతో 3 స్థల విద్యార్థులను ఉన్నతవిద్యకు పంపెదరు. హరిజన హాస్టళ్లకు రు 10 లు ఇచ్చెదరు. హరిజనసేవా సంఘములకు రు 6 వేలు స్కాలరుషిప్పులకు రు 9349.

1932 నుండి నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన

డాక్టరు. యం. కె. కోరాగారి దంత చికిత్సశాల.



పరిశుభ్రమైన దంతములవలన మనశరీరము నకు ఆరోగ్యము కలుగుచున్నది

ఆరోగ్యమే మహాభాగ్యము.

దంతములు నమ్మకముగా గ్యారంటిగా కట్టబడును.

అడ్రసు:—డాక్టరు. యం. కె. కోరా.

(రామకృష్ణయ్యరు కాఫీహోటలు ఎదుట వుండు ఆర్. సుబ్బయ్యనాయుడుగారి మిద్దెలో)

ట్రంకురోడ్డు నెల్లూరు.

స్టౌ బీడీ




ఒకసారి పీల్చి పొగాకునందలి సువాసన గమనిపుడు.

• దక్షిణాత్యులకు ఒక దివ్య సందర్శనము •

లక్ష్మీవారి

రాధాకృష్ణ ——— శ్యామసుందర్

ఆంధ్రము. అరవము.

### కావలెను

* నటీనటకులు కావలెను. ఒడ్డు, పొడుగూ, శీవి, *

శ్యామసుందర్ * విద్యగల ఉత్సాహవంతులు, కళోపాసకులు, ఫోటో * రాధాకృష్ణ *

* అరవం * లతో దరఖాస్తు లంపవచ్చును. నియమిత కేంద్ర * ఆంధ్ర.

స్థలాల్లో పరీక్షానంతరము ఎన్నుకోబడుదురు

కళాకోవిదుల సహాయము.

కార్యకర్తలు కార్య నిర్వాహకులు.

వివరములు

లక్ష్మీ సినిటోన్, లిమిటెడ్.

146 బ్రాడ్వే, మదరాసు.

ఆంధ్ర బ్రాంచి: ఇన్నీసుపేట, రాజమండ్రి.

దక్షిణజిల్లాలలో బ్రాంచి తిరునల్వేలి.

# జమీన్ రైతు

## తిరుపతి దేవస్థానము — పండార్ల గోల.

ఎ. రంగనాథం మొదలియార్ గారు తిరుపతి దేవస్థానం కమీషనరుగా వచ్చిన లగాయితు రైలుస్టేషను కెదురుగనున్న సత్రమును కట్టించి కొంత మందిని నౌకరీలనున్నూ, డోలీలున్నూ, కూలీలను తగుమైనరేట్లకు యేర్పాటుచేసి, సదరు సత్రములోనే భోజనహోటలున్నూ రైల్వే వారి బుకింగుఆఫీసున్నూ ఒక డిప్ పెసరీనున్నూ, బార్బరు షాపును, డోలీషాపున్నూ యితరమైన చిల్లర దుకాణములు యేర్పాటు చేసి యిప్పుడు క్రొత్తగా షాకాలలోనున్నూ కూడాను జంక్షనులలో యాత్రీకులకు తగుమైన సప్లయి వగైరా చేయుటకున్నూ తిరుపతిలో కొంతమంది పండాలుగాని కమీషన్ యేజంట్లుగాని డేలారీలుగాని యాత్రికులకు చేయు అన్యాయములు మోసములు వగైరా తెలుపుతూ సదరు యాత్రీకులకు సత్రమే వెళ్లమని ప్రచారము చేయుటకు సదరు జంక్షనులలో దేవస్థానముతరపున పిలిగ్రంగైడ్సును యేర్పాటుచేసినది యాత్రీకులకు చాలా సౌకర్యమగుచున్నది. తిరుపతికివచ్చె యాత్రీకులకు దేవస్థానం తరపున పై కనుపరచిన సత్కార్యములు కలుగజేసినందులకు యాత్రీకులు మొదలియార్ గారి కెంతయు కృతజ్ఞులు.

—యాత్రికుడు.

## పొదిలి తాలూకాలో శిస్తుల నిర్బంధాలు.

### రైతుల రాయబారం.

30-11-37 సా॥ 4 గంటలకు యీతాలూకా రైతులు షుమారు 200 మంది, యిప్పుడు ఎస్టేటు వుద్యోగస్తులు, శిస్తులు పెట్టి తొక్కటపెట్టుచున్నారని, మాదటోరియం అనేకారణములతో షావుకార్లు, అప్పులు యివ్వడంలేదని, భూములలో ఫలితములయినా, యింటికి వచ్చినట్లయినగింజలు అప్పిచ్చినాయినా పన్ను యిస్తామని, యెస్టేటునౌకర్లతో జనవరి నెల 15 వ తేదీ వర్కు వాయిదా చేయుమని అడుగగా ఎస్టేటువుద్యోగస్తులు వాయిదా యివ్వనేరదనీ తంటాలు పెడుతున్నారనిన్ని, గవర్నమెంటువారిని వాయిదా 1 నెల 15రోజులు యిప్పించమని శ్రీ రెవిన్యూమంత్రిగారికిన్ని నెల్లూరుజిల్లా కలెక్టరువారికిన్ని మహజరులు పంపుకొంటూ, పొదిలి మేజస్ట్రీటుగారి ఆఫీసుకుపోయి 5 గంటలకు వారికిగూడా 1 మహజరును యిచ్చి ప్రస్తుతకష్టములు యీ రకముగావున్నవని తెల్పిరి. గవర్నమెంటువారు యీ తాలూకా పరిస్థితుల ననుసరించు యీ బీదరయితుల మొర ఆలకించి 1938 జనవరి 15 తేదీ వర్కు వాయిదా యిప్పించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

ఒంగం వెంకటసుబ్బయ్య
పొదిలితాలూకా, కాంగ్రెసు కార్యదర్శి.

## కాళిదాసు వర్థంతి.

గతనెల 27 తేదీ నెల్లూరు మూలపేట సంస్కృతపాఠశాలయందు కాళిదాసువర్థంతి జయప్రదముగ జరుపబడెను. ప్రథమమున వార్షికనివేదిక చదువబడెను. అనంతరము పార్వతీ పరమేశ్వరుల వివాహఘట్టము కాళిదాసవిరచిత కుమారసంభవము ఏడవఅధ్యాయమునుండి ఇద్దరుబాలురు ఆయాపాత్రలధరించి సంభాషించిరి. అంతటపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమాన్ గోవిందాచార్యులుగారు కాళిదాసు కవిత్వవైభవముల గొన్నింటినిగూర్చి ముచ్చటించిరి. తరువాత ఆవిజ్ఞానశాకుంతలమందలి ద్వితీయాంకము విద్యార్థులు కొందరు ప్రదర్శించిరి. అధ్యక్షులు శ్రీయుత కే. యస్. రామస్వామిశాస్త్రిగారు, రిటైర్డు జిల్లా జడ్జిగారు, తన అధ్యక్షోపన్యాసముల కొన్ని చరిత్రాంశముల గురించి మాట్లాడిరి.

—బి. వరదాచార్యులు.

బరువుమోయు బండ్ల యినుపచక్రములవల్ల రోడ్లు పాడగుచున్నవని దక్షిణాఫ్రికా ప్రభుత్వము గుర్తించి చక్రములకు రబ్బరుటైర్లు తగిలించి రోడ్డుల కాపాడుచున్నారు.

## 1 టవ పేజీ తరువ.

మరత్తుల ఋక్తింపనివారు వ్యవసాయదారుడుగా పరిగణింపబడదు.

ఈ ఆక్టు క్రింద పరిష్కరింపబడిన అప్పులన్నిటికిని 1937 సం॥ అక్టోబరు 1 తారీఖు నుండియు వడ్డీ 100-కి 6 వంతున మాత్రమే యుండును. రాష్ట్రీయ ప్రభుత్వమువారు దీనిని మార్చవచ్చును.

### పాత బాకీలు.

రెండు సంవత్సరముల కు పూర్వము బాకీగయున్న మొత్తములు, జరుగుచున్న రెండు సంవత్సరముల బాకీలు కట్టుటవలన రద్దయిపోవును. 1345 ఫసలీకిని, అంతకుపూర్వ ఫసలీకిని ఒకరైతు 500 రూపాయలు చెల్లింపవలెనని తలంపుడు. 1346, 1347, ఫసలీలకు అతడు 200రూపాయలు చెల్లింపవలెనని తలపుడు ఈ ఆక్టు అమలులోనికి వచ్చిన 15 మాసములలోగా నతడు 200 రూపాయిలు కట్టినచో నపుడు. ప్రాతబాకీ 500 చెల్లించినట్లే తలంపబడును. 1345 ఫసలీకిని, అంతకు పూర్వ రయితు 700 రూపాయలు బాకీపడెనను కొనుడు 1346, 1347 ఫసలీకి 200 రూపాయిలు బాకీపడెనని తలపుడు. జరుగుచున్న ఫసలీల బాపతు మొత్తములో నతడు సగముమాత్రమే చెల్లించినచో, పూర్వపుబాకీలో సగముమాత్రమే అనగా 250 మాత్రమే చెల్లించినట్లు తలపబడును.

ఈ ఆక్టు అమలులోనికి రాక పూర్వము ఇన్‌సాల్వెంటుగా నిర్ణయింపబడినవానికి ఈఆక్టు వర్తింపదు.

ఒకడిక్రీ అమలు చేయునప్పుడు ఋణగ్రస్తుడగు వ్యవసాయదారునియొక్క చరాస్తిగాని, స్థిరాస్తిగాని అమ్మకేయబడినట్టయిన, తాను వ్యవసాయదారుడనియు, తనకు ఈఆక్టును వర్తింపవలెననియు అతడు కోర్టులో దరఖాస్తు పెట్టవచ్చును. కోర్టువారు అతను వ్యవసాయదారుడని సంతృప్తిచెందినచో నతనికి ఆక్టును వర్తింపచేయవచ్చును.

దక్షిణాఫ్రికాన పుట్టలోనికి ఒకపాము వెళ్లుటను ఒకరుచూచి పుట్టను త్రవ్వగా దానిలో 1160 పాములుండెను.

## నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము.

పై సమావేశము 29-11-37 తేది జిల్లాకాంగ్రెసు కార్యాలయమందుజూడి క్రిందితీర్మానములు గావింపబడెను.

(1) జమీన్ రైతుల పరిస్థితులను తెలుపుటకు సర్కారువారు పంపించిన ప్రశ్నావళిని చదువబడినది. ఇందువిషయమై కార్యదర్శులు తయారుచేసినట్టి జవాబులను అంగీకరించుచు వీటిని వెంటనే ప్రభుత్వమువారికి పంపించవలసినదిగా తీర్మానించిరి.

(2) జిల్లాఅంతటను రైతుసంఘ సభ్యులను చేర్పించి, నూతన గ్రామ, ఫిర్కా, తాలూకా సంఘములను నిర్మించుటకు, ప్రతితాలూకాకు కొందరిని నియమించిరి.

(3) జిల్లారైతు అవసరమహాసభ క్రిందిఖర్చు అంగీకరించిరి.

| | |
|---|---|
| నోటీసులు, ఆహ్వానము | 9—8—0 |
| ప్రింటింగుచార్జీలు | 8—13—0 |
| పందెట్లు, పొష్టువగైరా | 9—4—0 |
| ప్రయాణం, రాకపోకలు | 7—8—0 |
| భోజనం వగైరా | 6—0—0 |
| | 41—1—0 |
| విరాళములు జమలు | 41—0—0 |

గండవరపు హనుమారెడ్డి,
బొమ్మా శేషురెడ్డి,
కార్యదర్శులు.


ఏ రత్నాలతో కూడిన పెట్టుబడియా ది

మీరు కోరుచున్నది!

జీవితము
అగ్ని
నీరు
ఇతర
ప్రమాదముల
భీమావ్యాపారము
నిర్వహింపబడును.

క్లెయిములు
యేడు కోట్ల
రూపాయలకు
పైగాకలవు.

# న్యూ ఇండియా

పాలిసీకంటె యెక్కువ భద్రప్రదమైన మంచి పెట్టుబడి విధానమేదియును లేదు.

ఆదర్శమైన మా ఆప్షన్ బెనిఫిట్ పాలిసీ

నిజముగా

ఆదర్శప్రాయమైన పెట్టుబడి విధానము.

ఈ పాలిసీప్రకారము రు 5000 ల పాలిసీ హోల్డరు, తనకుటుంబమునకు రు 15,070 ల విలువగల ఆస్తిని సహితము సమకూర్చ గలుగుచున్నాడు. సదరు ఐడియల్ ఆప్షన్ పాలిసి గురించిన కరపత్రములకు దయచేసి మాకు వ్రాసి తెప్పించుకొని చదువుడు.

న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
4/5, ఫస్టులైన్ బీచి, : : మద్రాసు








Printer Publisher, and Editor—N. V Rama Naidu, Zamin Ryot Press, 92 Dancuvari St, Nellore.